# మనం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణ పేట, వనపర్తి

గురువారం । 7 । ఆగస్టు । 2025 పేజీలు: 10


## ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

2

# నాణ్యత పాటించాలి



-వేగంగా అభివృద్ధి పనుల నిర్మాణాలు

-అధునాతన సదుపాయాలతో రూపు రేఖలు

-కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధిపై అధికారులుకు స్పష్టమైన ఆదేశాలు

-కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి పనులపై అధికారులుతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్, ఆగస్టు 06 (మనం ప్రతినిధి) : కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధికి కొనసాగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి జిల్లా కలెక్టర్ బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ తన ఛాంబర్లో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, తహసిల్దార్, ఇంజనీర్లు పాల్గొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు కొనసాగాల్సిన అవసరముందని -మిగతా 2లో

## తెలంగాణ గుండె చప్పుడు.. జాతిపిత

-తెలంగాణ సాధనకు అంకితమైన మహానుభావుడు

-ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

-జిల్లా కలెక్టరేట్లో తెలంగాణ జాతి పిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్, శాసనమండలి సభ్యుడు

2





## 6 గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి...

అబద్ధపు హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ...

2ఏండ్లు కావస్తున్న అమలు కానీ కాంగ్రెస్ హామీలు..

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్తారు..

జాతీయ బిసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి...

2



## బిసిలకు రిజర్వేషన్‌లు ఇవ్వాల్సిందే

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

2

# నాణ్యత పాటించాలి

మొదటి పేజీ తరువాయి

స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల ద్వారా గ్రామ రూపురేఖలు మారాలన్నదే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆదేశించారు. గ్రామాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడానికి అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా రోడ్లు, నీటి పారుదల, విద్యుత్, ఆరోగ్యం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సోలార్ విద్యుదీకరణ, మిషన్ భగీరథ వంటి రంగాల్లో పనుల వారిగా పురోగతి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి, ఆర్అండ్బి ఈఈ దేశ్యా నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

మహబూబ్ నగర్, 06 ఆగస్టు (మనం బ్యూరో): తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించుకుంటూ, తెలంగాణ భావజాల వ్యాప్తికి జయశంకర్ తన జీవితాన్ని ధారపోశారని ఆయన సేవలను కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరం లో కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు పూల.మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వెటర్నరీ అధికారి డా.మధు సూదన్ గౌడ్,డి.పి.అర్. ఓ శ్రీనివాస్,జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఇందిర,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా నాయక్,కలెక్టరేట్ ఏ. ఓ.సువర్ణ రాజ్,టి.ఎన్.జి. ఓ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి తదితరులు ఉన్నారు

# తెలంగాణ గుండె చప్పుడు.. జాతిపిత

**-తెలంగాణ సాధనకు అంకితమైన మహానుభావుడు**
**-ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి**
**-జిల్లా కలెక్టరేట్లో తెలంగాణ జాతి పిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి**
**ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్, శాసనమండలి సభ్యుడు**

నాగర్ కర్నూల్, ఆగస్టు 06 (మనం ప్రతినిధి) : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ గుండె చెప్పుడని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ జాతి పిత ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి



సందర్భంగా బుధవారం శాసనమండలి సభ్యుడు కూచకుళ్ళ దామోదర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యుడు కూచకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే శ్వాసగా, ఆశయంగా భావించి జీవితాంతం ఆదిశగా నిరంతరంగా పోరాడిన మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. స్వాప్నికుడిగా ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ జన హృదయాల్లో నిలిచిపోతారని కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి కొనియాడారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ తొలి ఉద్యమంలో రాష్ట్ర సాధన అనే భావన ప్రజల మనసుల్లో నిలిచిపోయేలా చేయడంలో ఆయన పాత్ర అమోఘమన్నారు. మేధావులు, విద్యావంతులు, ప్రజలు, యువతతో అనేక సభలు, సమావేశాలు నిర్వహిస్తూ ఉద్యమ జ్వాలను ప్రగతి పథంలో నిలిపారన్నారు. ఆయన చూపించిన దిశ, నిబద్ధత, ఆత్మీయత మలి ఉద్యమానికి ప్రేరణగా నిలిచి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బలమైన మౌలిక శిల్పిగా నిలిచిందన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో ఆయన చిరకాలం చెరగని గుర్తుగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.అమరేందర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 6 గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ..

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి...**
**అబద్ధపు హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ...**
**2ఏండ్లు కావస్తున్న అమలు కానీ కాంగ్రెస్ హామీలు..**
**రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్తారు..**
**జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి...**

కల్వకుర్తి ఆగస్టు 06(మనం న్యూస్): 6 గ్యారంటీల పేరుతో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మోసం చేసిందని జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీజేపీ కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు గన్నోజు బావిదేవ్ అధ్యక్షతన జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శివాజీ చౌక్ వరకు బీజేపీ నాయకులు, ప్రజలతో భారీ ర్యాలీలో



నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రైతులకు రైతుబంధు 15 వేలు,వృద్ధులకు 4 వేల పెన్షన్, వికలాంగులకు 6 పెన్షన్, యువతకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ వివాహానికి తులం బంగారం ఇస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు.మాట తప్పిన కాంగ్రెస్ పార్టీకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు.ఈనెల 15లోపు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనిపక్షంలో ఈనెల 30న కల్వకుర్తి నియోజకవర్గ ముఖద్వారం కడ్తాల మండల కేంద్రం నుంచి వృద్ధులు, వికలాంగులు,వితంతువులు, నిరుద్యోగులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లి వరకు ర్యాలీ నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి బీజేపీ నాయకులతో కలిసి వివిధ డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని కల్వకుర్తి తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇబ్రహీంకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మాజీ జెడ్పిటిసి కండె హరి ప్రసాద్,బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షుడు నీరుకంటి రాఘవేందర్ గౌడ్,మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్, కల్వకుర్తి పిఏసిఎస్ వైస్ చైర్మన్ శ్యాంసుందర్,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గంగాధర్ నాయకులు రామచంద్రారెడ్డి, రాంభూపాల్ రెడ్డి,శేఖర్ రెడ్డి,నర్సింహ,గంగాధర్, వివేకానంద,సురేందర్ గౌడ్, లతో పాటు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు రిజర్వేషన్ లు ఇవ్వాల్సిందే : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్, 06ఆగస్టు (మనం న్యూస్): బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పునరుద్ఘాటించారు.బుధవారం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో చేపట్టిన పోరు బాట మహాధర్నాలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నాయకుడు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేసిన సందర్భంగా బడుగు బలహీన వర్గాల ప్రజల స్థితిగతులను స్వయంగా ఆయన గమనించారని, వారికి విద్య , ఉద్యోగ, ఉపాధి అవకాశాలే కాకుండా చట్టసభల్లో సైతం రిజర్వేషన్లు అవసరమని ఆయన భావించారని అందుకే కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మెనిఫెస్టో లో బిసిలకు రిజర్వేషన్లు అమలు చేస్తామని హామి ఇచ్చామని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ బిసిలకు రిజర్వేషన్ అమలు చేసి వారికి రాజ్యాధికారం ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కుల గణన చేయించి, నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి, వారితో చర్చించి, అసెంబ్లీ లో బిసి రిజర్వేషన్ బిల్లు పెట్టి, బిసిలకు రిజర్వేషన్ ఆవశ్యకత పైన చర్చించి , అన్ని పార్టీలు ఏకగ్రీవంగా బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించి, కేంద్రానికి పంపించామని , కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బిసిల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని, వారికి విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు



లభించాలన్నా, వారు చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహించాలన్నా రిజర్వేషన్లు అవసరమని ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు , మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , ఎంపిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పర్మినెంట్ కోసం పోరాటాలు ఉధృతం చేయాలి

**రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్**
**గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు తక్షణ విడుదల చేయాలి**
**మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి**




మహబూబ్ నగర్ టౌన్, 06ఆగస్టు, (మనం న్యూస్): వారాంతపు సెలవులు, ఐడి కార్డులు, నెల నెల జీతాలు ఇవ్వాలి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు.నూతన కమిటీ ఎన్నిక బుధవారం రోజు సిఐటియు జిల్లా కార్యాలయంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా రెండవ మహాసభ జరిగింది .దీనికి ముఖ్య అతిథిగా తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ గ్రామపంచాయతీ కార్మికుల ను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ హామీ మేరకు జీతాలు నెల నెల అందించాలని, కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ, గ్రాటిటీ, పెన్షన్, ప్రమాద బీమా 10 లక్షలు సౌకర్యాలు కల్పించాలని, గ్రామపంచాయతీ కార్మికులపై గ్రామాల్లో పెత్తందారుల రాజకీయ నాయకుల వేధింపులు అరికట్టాలని, పై అధికారుల వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు .సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ఒకరి స్థానంలో ఇద్దరు ముగ్గురు మూడు వేలు నాలుగు వేలు కోసం పనిచేస్తున్నారని, ప్రభుత్వం ఎవరి జీతం వారి అకౌంట్లో వేసి ,అందరినీ ఆన్లైన్ ,లో పేర్లు ఎక్కించాలని ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షలు చేయాలని, ఎనిమిది గంటల పనిని అమలు చేయించాలని, రెండు పూటల పని కాకుండా ఒకే పూట పని చేయించి .వారికి సబ్బులు, డ్రస్సులు మాస్కులు , గ్లావుజు లు ,పనిముట్లు అందుబాటులో ఉంచాలని. వర్షాకాలంలో డెంగ్యూ ఫీవర్, టైఫాయిడ్, మలేరియా తదితర రోగాల బారిన గ్రామపంచాయతీ కార్మికులు పడకుండా హెల్త్ చెకప్ లు చేయించాలని, డిపిఓ ఆఫీస్ లో అందరి పేర్లు ఆన్లైన్లో నమోదు చేసి అన్ని రకాల సౌకర్యాలు అమలయ్యేట్లు ప్రత్యేక పర్యవేక్షణ డిపిఓ చేయాలని, కిందిస్థాయి పంచాయతీరాజ్ సిబ్బంది ఐడెంటి కార్డులు ఇవ్వకుండా ఇతర సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అట్లాంటి అధికారుల పైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి, సందేశం ఇచ్చారు. జిల్లా కార్యదర్శి ఎం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల సంఘ రిపోర్టును కర్తవ్యాలను జిల్లాలో చేపట్టాల్సిన పోరాటాలను వివరించారు అనంతరం నూతన కమిటీ ఎన్నికయింది . ఇందులో నారాయణ, వెంకటయ్య, చంద్రమ్మ, పాండు, కృష్ణయ్య ,రాజు, శ్రీశైలం, ప్రవీణ్, అంజమ్మ, బాలస్వామి, అచ్చులయ్య, చెన్నయ్య తదితరులు హాజరయ్యారు



# జయశంకర్ స్ఫూర్తితో ప్రజలకు ఉత్తమ సేవలు

**ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు.**
**అదనపు ఎస్పీ సురేష్ కుమార్**

మహబూబ్ నగర్, ఆగస్ట్ 6 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం అహర్నిశలు పోరాడిన ఉద్యమ నేత, ప్రజా బోధకుడు, విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని అదనపు ఎస్పీ సురేష్ కుమార్ పర్యవేక్షణలో ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రొ. జయశంకర్ చిత్రపటానికి అధికారులు, సిబ్బంది పుష్పాంజలులు అర్పించి నివాళులు సమర్పించారు. కార్యక్రమంలో ప్రసంగించిన అదనపు ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ - ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను అనేక దశాబ్దాలుగా ప్రపంచానికి తెలియజేశారు. ఉద్యమాలకు పునాది వేసి ప్రజలను చైతన్య పరచడంలో ఆయన పాత్ర అపూర్వమైనది. ఆయన జీవితంలో స్పష్టత, సిద్ధాంతం, తెలంగాణ పట్ల నిబద్ధత నేటి యువతకు దిశానిర్దేశంగా నిలుస్తాయి, అని అన్నారు. అంతేకాక, ఆయన స్పూర్తితో పోలీసు విభాగం మరింత ప్రజలతో దగ్గరగా ఉండి ఉత్తమ సేవలందించేందుకు ప్రయత్నిస్తుందని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో డీసీఆర్ బీ డీఎస్పీ రమణా రెడ్డి, ఎస్పీ సీసీ రామ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, ఆర్ ఐ లు రవి, నగేష్, ఆర్ ఎస్ ఐ లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి ఆలయానికి కానుకగా వెండి చెంబు

**బహుకరించిన డాక్టర్ అశ్విని నవదీప్**

మహబూబ్ నగర్, ఆగస్ట్ 6 (మనం న్యూస్): జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి (అయ్యప్ప కొండ ) ఆలయంలో అభిషేకం నిమిత్తం డాక్టర్ అశ్విని నవదీప్ వెండి చెంబు ను కానుకగా అందజేశారు. మహబూబ్ నగర్ కు చెందిన పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ తనయుడు జూనియర్ డాక్టర్ల సంఘం రాష్ట్ర నేత డాక్టర్ అశ్విని నవదీప్ తన స్వొంత ఖర్చుతో 148 గ్రాముల ( పద్దెనిమిది వేల రూపాయల విలువ చేసే ) వెండి చెంబును బుధవారం ఆలయ అర్చకులు అన్వేష్ గురు స్వామికి అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అన్వేష్ గురుస్వామి వెండి చెంబు తో అయ్యప్ప స్వామికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డాక్టర్ అశ్విని నవదీప్ , చంద్రశేఖర్ లను ఆలయ అర్చకులు ఆశీర్వదించగా ఆలయ కమిటీ ప్రతినిధులు ముత్యం గురుస్వామి తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.




# జిల్లాలో సైబర్ జాగ్రుకత దివాస్

**జిల్లా ఎస్పీ డీ.జానకి..**
**అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీసులు**

మహబూబ్ నగర్, ఆగస్టు 6 (మనం న్యూస్ ):జిల్లాలో సైబర్ జాగ్రుకత దివాస్ కార్యక్రమాన్ని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించమని జిల్లా ఎస్పీ డి. జానకి అన్నారు. ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగ్రుకత దివాస్₹సందర్భంగా మహబూబ్నగర్ జిల్లాలోని నవాబుపేట, హన్వాడ, కోయిలకొండ, దేవరకద్ర అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలు జిల్లా ఎస్పీ డి. జానకి, ఆదేశాల మేరకు, సైబర్ సెల్ మరియు స్టేషన్ పోలీసుల సమన్వయంతో నిర్వహించబడ్డాయి.

పోలీసు సిబ్బంది, విద్యా సంస్థల వద్ద విద్యార్థులకు, పౌరులకు మరియు మహిళలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టి, సైబర్ మోసాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన విషయాలను వివరించారు. ముఖ్యంగా మోసపూరిత పెట్టుబడులు, నకిలీ లోన్ యాప్స్, డిజిటల్ అరెస్ట్ మోసాలు, క్రెడిట్ కార్డు దుర్వినియోగం, ఫేక్ లింకులు, ఆన్లైన్ షాపింగ్ స్కామ్స్ తదితర అంశాలపై ప్రజలకు తెలియజేశారు.

వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన అవగాహన సెషన్లలో సైబర్ భద్రతకు సంబంధించిన ముఖ్యమైన చిట్కాలను కూడా ప్రజలకు అందించారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్, బ్యాంక్ వివరాలు, ఓటీపీలు తదితర వ్యక్తిగత సమాచారం ఏవిధంగా భద్రంగా ఉంచుకోవాలో వివరించారు. అనుమానాస్పద లింకులు, వీడియో కాల్స్, డబ్బు వస్తుందన్న ఆశతో క్లిక్ చేయడం వల్ల వచ్చే మోసాలపై హెచ్చరికలు ఇచ్చారు.

**జిల్లా ఎస్పీ డి. జానకి సందేశం:**

సైబర్ నేరాలు రోజురోజుకూ మారుతున్న టెక్నాలజీని అడ్డుగాను, ఆయుధంగాను వాడుకుంటున్నాయి. పౌరుల బలహీనతలను అర్థం చేసుకొని నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. అందుకే ప్రతి ఒక్కరు నిత్యం అప్రమత్తంగా ఉండాలి. మీకు తెలియని లింకులు, నంబర్ల నుండి వచ్చిన సందేశాలు, ఫోన్లు వెంటనే నమ్మకండి. అనుమానాస్పద లావాదేవీలకు వెంటనే స్పందించవద్దు. ఎవరి పేరుతోనైనా, ఏ పోలీస్ అధికారుల పేరుతోనైనా వీడియో కాల్స్, డబ్బులు అడిగే మెసేజ్లు వచ్చినా, అవి నకిలీ అనే విషయాన్ని గుర్తించాలి. మీరు మోసపోయినట్టయితే వెంటనే 1930కు కాల్ చేయండి లేదా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ .సైబరక్రైమ్.గివ్.ఇన్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయండి. అవగాహన ఉన్న పౌరుడే సురక్షితమైన డిజిటల్ భారత నిర్మాణానికి నిదర్శనం.

# మనం న్యూస్ కథనానికి స్పందించిన అధికారులు

మహబూబ్ నగర్, ఆగస్టు 6 (మనం న్యూస్ ): కష్టజీవులను కాటేస్తున్న కల్తీ కళ్ళు అనే కథనానికి జడ్చర్ల ఎక్సైజ్ అధికారులు స్పందించారు. భూత్పూర్ మండల పరిధిలోని మద్ది గట్ల, ఎలికిచర్ల, అన్న సాగర్, భూత్పూర్ గ్రామంలో బుధవారం ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. కల్లు దుకాణాలు నిర్వహించే వ్యాపారులకు పలు సూచనలు జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా కల్తీకల్లు విక్రయిస్తే కల్లు దుకాణం వ్యాపారులపై తగు చర్యలు తీసుకుంటామని జడ్చర్ల ఎక్సైజ్ సీఐ విప్లవ రెడ్డి కల్లు వ్యాపారుల ను హెచ్చరించారు .కల్తీ కల్లును తయారు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కల్తీ కల్లు తాగడం వల్ల కలిగే హాని గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ఎక్సైజ్ బృందం పాల్గొన్నారు.


కష్ట జీవులను కాటేస్తున్న
కల్తీ కల్లు

మహబూబ్ నగర్, ఆగస్టు 05 (మనం బ్యూరో)



# సామాజిక భద్రత పథకాలపై, బ్యాంక్ రుణ ఉత్పత్తులపై అవగాహన సదస్సు

**ముఖ్య అతిథిగా మేనేజర్ కె.వి. ప్రశాంత్ రెడ్డి**



హన్వాడ మండలం, ఆగస్టు 06,(మనం న్యూస్): తెలంగాణ గ్రామీణ బ్యాంక్, వెపూర్ శాఖ ఆధ్వర్యంలో సామాజిక భద్రత పథకాలు మరియు బ్యాంక్ రుణ ఉత్పత్తులపై అవగాహన సదస్సు. మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం రామన్నపల్లి గ్రామంలో విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ మహబూబ్నగర్ చీఫ్ మేనేజర్ కె.వి. ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వెపూర్ శాఖ మేనేజర్ పి. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న ఇతర ముఖ్య అధికారులుగా:

ఏ. రవి కుమార్, ప్రాసెసింగ్ అధికారి, ఏఎంహెచ్ ఈ కార్యక్రమంలో ప్రజలకు వివరణ ఇచ్చిన ముఖ్య అంశాలు:ప్రధాన్ మంత్రి జనధన్ యోజన, జీరో బ్యాలెన్స్ అకౌంట్లు, రూపే కార్డులు, బీమా లాభాలు,

సామాజిక భద్రత పథకాలు:

ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన,ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన,అటల్ పెన్షన్ యోజన,

బ్యాంక్ రుణ పథకాలు:

ప్రధాన మంత్రి ముద్రా యోజన.

చిన్న వ్యాపారుల కోసం అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ వ్యవసాయ మౌలిక వసతుల అభివృద్ధి కోసం డైరీ, గొర్రెలు, మేకలు మరియు పౌల్ట్రీ పెంపకం - పశుపోషణ అభివృద్ధికి వేర్హౌస్ నిర్మాణంపై రుణాలు - అగ్రి ఇన్ఫ్రా ఫండ్ ద్వారా

ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన - రూఫ్టాప్ సోలార్ ప్యానెల్లపై ప్రభుత్వ సహాయం, మహిళా వ్యాపారోధ్యమకులకు ప్రత్యేక ప్రోత్సాహం ఇవ్వడం జరిగింది. ముద్రా యోజన ద్వారా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు, డైరీ, పౌల్ట్రీ వంటి రంగాల్లో రుణాలు పొందేందుకు బ్యాంక్ అధికారులు అవగాహన కల్పించారు.బ్యాంక్ అధికారులు పథకాల అర్హతలు, దరఖాస్తు విధానం, ప్రయోజనాలు మరియు రీపేమెంట్ షరతులపై ప్రజలకు సరళమైన భాషలో వివరించారు. అనంతరం ప్రశ్నోత్తరాల ద్వారా గ్రామస్తులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా స్వాగతించి, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అభ్యర్థించారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి

మహబూబ్ నగర్, ఆగస్టు 6 (మనం న్యూస్ ): జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలం తీర్మాలపూర్ గ్రామ పంచాయతీకి చెందిన కొల్లూరి నాగయ్య(60) అనారోగ్యంతో మరణించారు. ఆయన మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం మృతుని కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని అభిమన్యు యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, కొత్త ఇస్తారయ్య, కొల్లూరి మల్లయ్య, బయ్యా రమేష్, చుక్కఆంజనేయులు, రాములు గ్రామస్తులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్‌లో ఘనంగా పీజీ విద్యార్థులకు వీడ్కోలు

**పోటీ పరీక్షలలో రాణించాలి**

**కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి.రాజేంద్ర ప్రసాద్**

మహబూబ్ నగర్ టౌన్, 06ఆగస్టు, (మనం న్యూస్): స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలోని జంతు శాస్త్రం, రసాయన శాస్త్రం, తెలుగు సబ్జెక్టుల కు సంబంధించిన పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రథమ సంవత్సర విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడుకోలు పార్టీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పీజీ అనంతరం పోటీ పరీక్షలలో భాగంగా సెట్, నెట్, రీసెర్చ్ ఇనిస్టూట్స్ లో ఎంట్రన్స్ ఎగ్జామ్స్ రాసి సైంటిస్టులుగా కూడా రాణించవచ్చు, ప్రభుత్వ ఉద్యోగాల కంటే ప్రైవేట్ సెక్టార్లో ఉపాధి అవకాశాలు ఎక్కువ, నూతన టెక్నాలజీని విద్యార్థులు అవగాహన చేసుకుంటూ ఉండాలని నిర్మాణ రంగంలో విప్లమాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని, మార్పు లకు అనుగుణంగా అనేక ఉపాధి అవకాశాలు పెరుగుతున్నా యని స్కిల్ ఉంటే చాలు ఉపాధి సంపాదించవచ్చు అంటూ మాట్లాడారు. అనంతరం సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులు ప్రధానోత్సవం చేయడం జరిగింది. చివరగా జూనియర్లు సీనియర్లు చేసిన నృత్యాలు ఆద్యాంతం వినోదాత్మకంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ అనిత , జంతుశాస్త్ర విభాగ ఇన్చార్జ్ డాక్టర్ ఎం ప్రవీణ్ కుమార్, తెలుగు విభాగాధిపతి డాక్టర్. లక్ష్మీనరసింహారావు, శ్రీలత, అది బాతాజ్, డాక్టర్.సి.హెచ్. శివప్రసాద్, ఎం. వెంకటరమణమూర్తి పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

హన్వాడ మండలం, ఆగస్టు 06,(మనం న్యూస్): హన్వాడ మండల కేంద్రంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కిష్ట నాయక్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కిష్ట నాయక్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ బహుభాషా కోవిదుడు మరియు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కిష్ట నాయక్ మరియు డిప్యూటీ తహసీల్దార్ వేంకటేశ్వర్ రావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





## ఇందిరమ్మ ఇళ్లు భూమి పూజలో పాల్గొన్న మాజీ ఛైర్పర్సన్

జడ్చర్ల, ఆగస్ట్ 6 (మనం న్యూస్): జడ్చర్ల మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ వారి 08 వ వార్డు లో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిపొందిన, అమీనా బేగం ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజలో పాల్గొని మంజూరు పత్రాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ నంద కిషోర్, కాంగ్రెస్ నాయకులు కృష్ణారావు, జమీర్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు అజ్జూ, తదితరులు పాల్గొన్నారు.

## 420 హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి

హన్వాడ మండలం, ఆగస్టు 06,(మనం న్యూస్): మహబూబ్నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలో ఈరోజు రైతుల పక్షాన సమయానికి ఎరువుల అందించాలని నాణ్యమైన విద్యుత్ 24 గంటలు అందించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ధర్నా నిర్వహించి, ఎమ్మార్వో కు దరఖాస్తు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కరుణాకర్ గౌడ్ నాయకులు మాజీ ఎంపీపీ బాలరాజు, కొండ లక్ష్మయ్య, బోడ నరేందర్, జంబలయ్య, చెన్నయ్య, అన్వర్, నాగన్న, శ్రీనివాసులు, బసిరెడ్డి, తేజ, కాలే యాదయ్య, రాజు, గోపాల్ శ్రీనివాసులు,వెంకటయ్య, భీమయ్య,మల్కయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గ్రామంలో ప్రజాభద్రత-పోలీసుల బాధ్యత

**తీగలపల్లి గ్రామంలో షీ టీం అవగాహన కార్యక్రమం..**



నవాబుపేట, ఆగస్టు 6 (మనం న్యూస్ ): మండల కేంద్రంలోని తీగలపల్లి గ్రామంలో ప్రజాభద్రత-పోలీసుల బాధ్యత అనే నినాదం పై షీ టీం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నవాబుపేట ఎస్సై విక్రం ఆధ్వర్యంలో కళాబృందం వారిచే గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని కలిగించారు.

స్కూళ్ళు కాలేజీలు గ్రామాలు, పట్టణాలు, మారుమూల ప్రాంతాలలోని ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, చట్టాలపై అవగాహన కల్పించడం, నేరాల నివారణకు ప్రజలను చైతన్యవంతం చేయడం వంటి అంశాలపై వివరంగా వెల్లడించారు. పోలీసుల ఉనికి మీ భద్రత కోసం' చట్టపరంగా జీవించే వారు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. వర్గాలుగా విడిపోయి గొడవలు పెట్టడం సమాజ అభివృద్ధికి ఆటంకం.అలాంటి అసాంఘిక శక్తులను కట్టడి చేయడంలో పోలీసులు అహర్నిశలు పనిచేస్తూనే ఉన్నారని తెలిపారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు అన్నివేళలా పోలీసు రికార్డుల్లో ఉంటారని ఇది జీవితాంతం మచ్చ. వారికే కాదు వారి తదనంతరం వారసులకు కూడా మచ్చగా నిలుస్తుందని అన్నారు.

ఎన్నికల సమయంలో గందరగోళం సృష్టించే వారిపై కఠిన చర్యలు - బైండోవర్లు తప్పవని హెచ్చరించారు. కేసుల్లో ఇరుక్కుంటే ఉద్యోగాలు, పాస్పోర్ట్, విదేశీ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని. అలాంటి వారికి ఇంటా బయట కనీస మర్యాదలు విలువలు లేకుండా పోతాయని వివరించారు. మహిళల పట్ల గౌరవం తప్పనిసరి పాటించాలని మహిళలను వేధింపులపై శిక్షలు తీవ్రంగా ఉంటాయి అన్నారు. ముఖ్యంగా బాలికలు చదువుకునే వయసులో ప్రేమలు పెళ్ళిళ్ళు అని మోహ వ్యామోహాలకు లోనై చిన్న చిన్న ఆకర్షణలకు గురై విలువైన జీవితాన్ని, భవిష్యత్తును పాడుచేసుకోవద్దని అన్నారు.

మహిళలు విద్యార్థినులపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే షిటీమ్ కొండంత అండగా ఉంటుందన్నారు. అలాంటి వారిపై సమాచారం ఇచ్చి సహాయం పొందండి అన్నారు. బాధిత బాలికలకు మహిళలకు భరోసా, సఖీ సెంటర్ల ద్వారా మానసిక స్థైర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. సైబర్ మోసాలకు లొంగకుండా, ఆశలకు బలి కాకూడదని. ఒకవేళ సైబర్ మోసానికి గురై నష్టపోయినపుడు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 సంప్రదించి సహాయం పొందాలన్నారు.

డ్రగ్స్, గంజాయి, మద్యం, పేకాట - ఇవి జీవితాలను నాశనం చేస్తాయి. డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాల తయారీ సరఫరా వినియోగం ఎక్కడైనా జరుగుతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాము. మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలకు అలవాటైన బాధితుల వివరాలు తెలియపరచిన యెడల 'డీ అడిక్షన్ సెంటర్ల' ద్వారా చికిత్స అందించి తిరిగి మామూలు స్థితికి వచ్చేటట్లు చేస్తున్నాము.

రోడ్డు భద్రత పాటించాలి - మద్యం సేవించి వాహనాలు నడపకండి. అక్రమ రేషన్ వ్యాపారాలు చేయడదు.. ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేయరాదని అక్రమ రేషన్ వ్యాపారాలు చేయడం కూడా నేరమే.నని ఎస్సై విక్రం అన్నారు. రోడ్డు భద్రత పాటించి మద్యం సేవించకుండా వాహనాలు నడపాలని సూచించారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి. వారికి పెద్దలు ఆదర్శంగా ఉండి మహబూబ్ నగర్ జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చాలన్న జిల్లా ఎస్పీ డి.జానికి సంకల్పాన్ని వివరించారు. ప్రజలతో పోలీసుల భాగస్వామ్యం ద్వారా సమాజ శాంతి భద్రతలు మెరుగుపడతాయని, సమస్యలు ఉన్నచో నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట ఎస్సై విక్రమ్ వారి సిబ్బంది, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై సుజాత, గ్రామ ప్రజలు యువకులు మహిళలు విద్యార్థులు సురక్ష పోలీసు కళాబృందం సభ్యులు డి.రాములు, బి.జగదీష్, బాలరాజు ఎ ఎచ్ టీ యూ, షి టీమ్ సభ్యులు, పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ఓ వ్యక్తి అదృశ్యం



కల్వకుర్తి రూరల్ ఆగస్టు 06 (మనం న్యూస్): ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో చోటు చేసుకుంది.స్థానిక ఎస్సై మాధవరెడ్డి తెలిపిన వివరాల మేరకు కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన వంగూరు రవి 38 గత మూడు నెలల క్రితం బ్రతుకుదెరువు కోసం కూలి పనికి వెళుతున్నానని తన భార్య స్వరూపకు చెప్పి వెళ్లినట్లు తెలిపారు.గతంలో కూడా ఇలాగే తన భర్త వంగూరు రవి కూలీ పనుల కనీ వెళ్లి పది రోజుల వరకు ఇంటికి రాలేదని వంగూరు స్వరూప తెలిపినట్లు ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు. అదృశ్యమైన వ్యక్తి భార్య వంగూరు స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.పై వ్యక్తి సమాచారం ఎవరికైనా తెలిసినచో 8712657752, 8712665760 నంబర్లకు తెలపాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**బిజెపి నాయకులు రఘురాం గౌడ్ ఆధ్వర్యంలో**

హన్వాడ మండలం, ఆగస్టు 06,(మనం న్యూస్): హన్వాడ మండలం పెద్దదర్పల్లి గ్రామంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన హన్వాడ మండల బీజేపీ నాయకులు రఘు రామ్ గౌడ్ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ ప్రసాద్ గ్రామస్తులు. ఈ సందర్భంగా రఘురాం గౌడ్ మాట్లాడుతూ జయశంకర్ సార్ గురించి 1969 తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. 1952 లో జయశంకర్ నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్, ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నాడు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకుడిగా ఆయన 1954 లో ఫజల్ అలీ కమిషన్కు నివేదిక ఇచ్చాడు ఉద్యమంలో మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలంగాణ సమాజానికి



ఆయన చేసిన సేవలు మరువలేను అని గుర్తు చేశారు అదేవిధంగా ఆయన ప్రొఫెసర్ గా మరియు ఉద్యమ నేతగా తన జీవితాన్ని తెలంగాణ సాధించే దశలో తెలంగాణ సమాజానికి అంకితం చేశారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రఘురాం గౌడ్ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ ప్రసాద్, మాజీ సర్పంచ్ రామస్వామి గౌడ్,మాజీ ఉప సర్పంచ్ ప్రతాప్,యాదయ్య గౌడ్,భీమేష్ గౌడ్,గొల్ల పెంటయ్య,నర్సింలు, డీలర్ యాదయ్య గౌడ్, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# వివాహిత మహిళా అదృశ్యం

ఊర్కొండ ఆగస్టు 06(మనం న్యూస్): మహిళా అదృశ్యం జరిగిన ఘటన నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండల పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై కృష్ణదేవ తెలిపిన వివరాల ప్రకారం జకినాలపల్లి గ్రామానికి చెందిన వివాహిత మహిళా మారతమ్మ ఈనెల 1వ తేదీ నుండి కనిపించడం లేదని అదృశ్యమైన మహిళ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు. పై చిత్రంలో కనబడుతున్న అదృశ్యమైన మహిళ ఆచూకీ తెలిసినవారు 8712657754 నంబర్ కు సమాచారం ఇవ్వాలని ఎస్సై కృష్ణదేవ కోరారు.



# సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**కల్వకుర్తి సీఐ నాగార్జున...**

కల్వకుర్తి రూరల్ ఆగస్టు06 (మనం న్యూస్): సైబర్ నేరాలపై విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని కల్వకుర్తి సీఐ నాగార్జున సూచించారు.సైబర్ జాగ్రత్త దివాస్ సందర్భంగా బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఐ నాగార్జున సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంతో పాటు పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా సైబర్ నేరాలు మోసాలపై నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సిఐ నాగార్జున ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలు మోసాల బారిన పడకుండా ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.సైబర్ నేరాలు మోసాలపై పట్ల విద్యార్థులు ప్రతిఒక్కరికి అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మాధవరెడ్డి,సిబ్బందితో పాటు కళాశాల ప్రిన్సిపల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇండ్లను నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి

**ఊర్కొండ ఎంపీడీఓ కృష్ణయ్య...**

ఊర్కొండ ఆగస్టు 06(మనం న్యూస్): ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని ఊర్కొండ ఎంపిడిఓ కృష్ణయ్య సూచించారు. బుధవారం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి, జగబోయినపల్లి, గ్రామాల్లో మొదటి విడత మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎంపీడీఓ కృష్ణయ్య ఫోటో కాప్చర్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు బేస్మెంట్ లెవెల్ పనులు పూర్తయితే మొదటి విడత సహాయం కొరకు ఫోటో కాప్చర్ చేయించుకోవాలని సూచించారు.అంతకంటే ముందు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి ఎంపీడీఓ కృష్ణయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, గృహ నిర్మాణ శాఖ ఏఈ తరుణ్,పంచాయతీ కార్యదర్శులు హరికృష్ణ,కిరణ్ కుమార్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మందులన్నీ ఉన్నయా..?

**-వైద్యుల హాజరు, మందుల నిల్వలపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్**
**-బిజినేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**
**-ఆసుపత్రిలో వైద్య సేవలెలా ఉన్నాయో పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్, ఆగస్టు 06 (మనం ప్రతినిధి) :మందులన్నీ ఉన్నయా..? వైద్యులు సకాలంలో హాజరౌతున్నరా..? అంటూ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆరా తీశారు. బిజినేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్య సేవలెలా ఉన్నాయో పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులు, ఔషధాల నిలువలను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది అందరూ రెగ్యులర్ విధులకు హాజరవుతున్నారా లేదా అని ఆరా తీశారు. రోజూ ఓపికి ఎంత మంది వస్తున్నారు..?, ఇప్పటి వరకు ఎంతమంది నమోదు అయ్యారని మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. అన్నిమందులు అందుబాటులో ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికున్ గునియా అంటు వ్యాధులకు అవసరమైన మందులు నిల్వలు ఉంచుకోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్స్ వద్దకు వెళ్లి ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయని, మంచిగా చూస్తున్నారా అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. మెడిసిన్ బయటి నుంచి తెచ్చుకోమని వైద్య సిబ్బంది ఏమైనా చెప్పారా అని ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గదులు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ ఆసుపత్రి లో ఇప్పటి వరకు న్ని డెలివరీ కేసులు నమోదయ్యాయి, ఎన్ని నార్మల్ ప్రసవాలు జరిగాయని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని, వైద్యులకు కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, పేద ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేలా క్షేత్రస్థాయిలో వైద్యులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.



# పాలమూరు ఉపాధ్యాయురాలు శివలీలకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్

**భర్త ప్రోత్సహంతో...**
**చదువుపై ఆసక్తి**
**అభినందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు**

మహబూబ్ నగర్, 06ఆగస్టు, (మనం బ్యూరో): మండికాడి శివలీల ప్రఖ్యాత ఉస్మానియా యూనివర్సిటీ నుండి సోషియాలజీ విభాగంలో ప్రొఫెసర్ సునంద పాండే పర్యవేక్షణలో సోషల్ ఇంటెలిజెన్స్:సెల్ఫ్ అవేర్నెస్, సోషల్ కాగ్నిషన్ అండ్ అకడమిక్ అచీవ్మెంట్ (ఎ సోషియో సైకలాజికల్ స్టడీ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ ఎట్ ఉస్మానియా యూనివర్సిటీ) అనే అంశంలో పరిశోధన పూర్తి చేసినందుకు గాను డాక్టరేట్ పట్టాను ప్రధానం చేస్తున్నట్లు ఉస్మానియా యూనివర్సిటీ నేడు (06.08.2025) బుధవారం. వెల్లడించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆరట్స్ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాసీం , వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామయ్య , సూపర్వైజర్ సునంద పాండే , ప్రొఫెసర్ గణేష్ , అసిస్టెంట్ ప్రొఫెసర్ పరంధాములు తదితరులు డాక్టర్ శివలీలను అభినందించారు.

డాక్టర్ శివలీల ప్రస్తుతం మహబూబ్నగర్ జిల్లా, దేవరకద్ర మండలం హజిలాద్ ప్రాథమికోన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ శివలీల ఒక వైపు కుటుంబ, మరొక వైపు ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తూనే ప్రముఖ ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ సాధించడం మా పాఠశాలకు గర్వకారణమని, శివలీలను అభిందిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైపాల్ రెడ్డి, శ్రీధర్, గీత,



నరేందర్ తదితరులు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.

శివలీల చాలా నిరుపేద కుటుంబంలో జన్మించారు. తను పుట్టక ముందే తండ్రి మరణించారు. తల్లి మండికాడి అంజమ్మ కష్టపడి చదివించారు. డాక్టర్ శివలీల చిన్న నాటి నుండే చదువులో చక్కటి ప్రతిభ కలిగిన వారు. ప్రాథమిక పాఠశాల బండ్లగేరి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనూ, మోడల్ బేసిక్ హై స్కూల్ లో 10 వ తరగతి వరకు, మహబూబ్ నగర్ లోని ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజ్ లో ఇంటర్మీడియట్ ఇంటర్ చదివి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ అవార్డ్ అందుకున్నారు. ఆర్థిక పరిస్థి బాగోలేక పోవడం వలన ప్రైవేట్ పాఠశాలలో టీచర్ గా పని చేస్తూ, ఓపెన్ డిగ్రీ ద్వారా పట్టాను పొందారు. వికారాబాద్ లో టీటీసీ పూర్తి చేసి, ప్రభుత్వ సెకండరీ గ్రేడ్ టీచర్ గా ఎంపికయ్యారు. తర్వాత బీఈడీ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించి స్థానిక నలంద బీఈడీ కాలేజీ లో బీఈడీ పూర్తి చేశారు. తర్వాత ఉస్మానియా యూనివర్సిటీ ఆరట్స్ కాలేజీ నుండి సోషియాలజీ లో పీజీ పూర్తి చేశారు. సోషియాలజీ సబ్జెక్ట్ లో సెట్, నెట్ వంటి పరీక్షలు వ్రాసి అర్హత సాధించారు. అదే ఒరవడిని కొనసాగిస్తూ ప్రస్తుతం సోషియాలజీ డిపార్ట్మెంట్ నుండి పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ అందుకున్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ శివలీల మాట్లాడుతూ పేద కుట్టుంబ వల్ల తాను పడ్డ కష్టాల వల్ల ఎక్కడ ఇబ్బందులు పడకుండా చదువు ద్వారా నే అనేక ఇంబ్బందులను దూరం చేయవచ్చునని ఎంతో ఇష్టంగా చదివినట్లు ఆమే తెలిపారు. భర్త ప్రోత్సహం తో అన్ని మర్చిపోయానని చదువుపై ఆసక్తి పెరిగిందని వెల్లడించారు. యూనివర్సిటీ ప్రొఫెసర్ లు రామయ్య కి, సునంద పాండే కి, పరంధాములు కి ధన్యవాదములు తెలిపారు. మహబూబ్ నగర్ లో గురువు రామకృష్ణ రెడ్డి కి, కిష్టారెడ్డి కి, పాఠశాల ఉపాధ్యాయులకు, దేవరకద్ర ఎం ఈ వో బలరాం కి, నాగేంద్రమ్మ కి , రాజేశ్వరి కి అదే విధంగా తనను ఎంతగానో ప్రోత్సహించిన భర్త డాక్టర్ కృష్ణ మోహన్ హాస్టల్ హెల్పర్ అధికారి, జిల్లా కోశాధికారి తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం ,పిల్లలు శ్రీవిహాన్, శ్రీహారిణీ మరియు కుటుంబ స్నేహితులు డాక్టర్ రవి బాబు, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారులు సంఘం జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. చంద్రా నాయక్,శ్యాంసుందర్ రెడ్డి, దేవేందర్, మహేశ్వర్ రెడ్డి, కృష్ణ కుమార్ గౌడ్, యుగంధర్ నాయుడు తదితరులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎవరినీ ఉపేక్షించం..

**-పరిశుభ్రత తోనే ఆరోగ్యం**
**-వంటగది నిరంతరం శుభ్ర పరచాలి**
**-ప్రభుత్వం సూచించిన మెనూ పాటించాల్సిందే..**
**-వేడిగా ఉన్న పదార్థాలనే విద్యార్థులకు వడ్డించాలి**
**-విద్యార్థినుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు**
**మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**




నాగర్ కర్నూల్, ఆగస్టు 06 (మనం ప్రతినిధి) : విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎవరినీ ఉపేక్షించెది లేదని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకులను బుధవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకులలో అస్వస్థకు గురైన విద్యార్థుల ఆరోగ్య వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. గురుకులలో ప్రస్తుతం మెస్ కమిటీతో భోజనం ఎలా ఉందిన అడిగి తెలుసుకున్నారు. బియ్యాన్ని పరిశీలించి, బియ్యం స్టాక్ రిజిస్టర్ను చెక్ చేశారు. వండే బియ్యాన్ని ఒకరోజు ముందే శుభ్రం చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలని వంట ఏజెన్సీకి కలెక్టర్ సూచించారు. గురుకుల పాఠశాలలో చదువులు, వసతులు, సమస్యలు తదితర అంశాలను కలెక్టర్ తన పర్యటనలో నిశితంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందించే భోజనంలో నాణ్యత, పరిశుభ్రత పాటించాలని, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిబ్బందికి కలెక్టర్ హెచ్చరించారు. వంట శాలను సందర్శించి విద్యార్థుల కోసం వండిన ఆహార పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. స్టోర్ రూమ్ ను సందర్శించి నిల్వ చేసిన సరుకులను పరిశీలిస్తూ నాణ్యమైన సామగ్రిని తెప్పించుకోవాలన్నారు. తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి సామర్థ్యాలను పరీక్షించి కలెక్టర్ సూచనలు, సలహాలను అందజేశారు. ప్రతిరోజూ విద్యార్థినులను గమనిస్తూ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకోవాలని ప్రిన్సిపల్ కు సూచించారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినుల ఆరోగ్యం, వసతులతో పాటు విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ప్రిన్సిపల్ కు ఆదేశించారు. అనంతరం కలెక్టర్ తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడారు. మెనూ బోర్డును పరిశీలిస్తూ భోజనం ఎలావుంది..? మెనూ ప్రకారంగా పెడుతున్నారా..? అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరు పాఠశాలలో ధైర్యంగా ఉండాలని, 100 శాతం హాజరు నమోదు ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యాపరంగా ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగ పరచుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. చదువులో చక్కటి తెలివి తేటలు, ఏదైనా సాధించగల సామర్థ్యం ఉన్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నారన్నారు. వారి సామర్థ్యాలకు పదును పెట్టి ఉత్తమ విద్యా బోధన అందించినట్లయితే భావి భారత పౌరులుగా సమాజం గర్వించే విధంగా ఎదుగుతారని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు ఉన్నారు.



# అంతరాలు లేని సమాజ నిర్మాణమే భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**

జడ్చర్ల, ఆగస్టు 6 (మనం న్యూస్) : రోజురోజుకు సమాజంలో మనుషుల మధ్య డబ్బు హోదా కులము మతము ప్రాంతము ఇలా అనేక రకాల రూపాలలో పెరుగుతున్న అంతరాలను రూపుమాప చేసి అంతరాలు లేని సమ సమాజ స్థాపన సిపిఐ లక్ష్యమని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు బుధవారం జడ్చర్ల పట్టణంలోని గౌడ ఫంక్షన్ హాల్ లో సిపిఐ మహబూబ్నగర్ జిల్లా 23వ మహాసభల్లో భాగంగా ప్రతినిధుల మహాసభ నిర్వహించారు ప్రజల మధ్య అంతరాలు గీసుకొని బ్రతికే బానిస సమాజం మనకు వద్దని మనిషిని మనిషిగా గౌరవించే మంచి సమాజం వైపు అడుగులు వేయాలని గడిచిన 100 సంవత్సరాలుగా సిపిఐ అందుకే ఈ దేశంలో పోరాటం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేసిందని గతంలో అనేక ఎన్నికల సభలలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రధాని మోడీ నుంచి మొదలుకొని ప్రతి



నాయకుడు హామీ ఇచ్చారని నేడు అధికారంలోకి వచ్చి ఎన్నో రోజులు గడుస్తున్నా పాలమూరు జిల్లాకు అన్యాయం చేశారని విమర్శించారు తక్షణమే రాష్ట్రంలో ఉన్న బిజెపి 8 మంది పార్లమెంటు సభ్యులు చొరవ తీసుకొని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కి సంబంధించిన అంశాన్ని బిజెపి కావాలని నాన్చుడు ధోరణితో వ్యవహరిస్తుందని విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీలో నిర్వహిస్తున్న రిజర్వేషన్ అమలుకై వారు చేస్తున్న ఆందోళనకు సిపిఐ మద్దతు ఉంటుందని తెలిపారు జిల్లాలో పేరుకుపోయిన అనేక సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు అంతకుముందు సభలో ప్రారంభ సూచికగా సిపిఐ పతాకావిష్కరణ చేశారు సభలో గత మహాసభ నుండి మహాసభ వరకు అమరులైన అమరవీరులకు నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి బాలకిషన్, సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్, సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి పరమేష్ గౌడ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపల్లి రాము, పి సురేష్ కృష్ణ యాదవ్, ఆల్వాల్ రెడ్డి, గోవర్ధన్, మహిళా సమైక్య నాయకురాలు భార్గవి, పద్మ, ఏఐవైఎఫ్ నాయకులు మహేష్, ఎండి కలీం, ఎండి మన్సూర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రాజు, శంకర్ నాయక్, అమర జ్యోతి శ్రీను, ప్రజానాట్యమండలి నాయకులు టి మల్లయ్య పర్వతాలు, శివ తదితరులు పాల్గొన్నారు



# జిల్లాలో తగినన్ని నిల్వలు

**-కృత్రిమ ఎరువు కొరత సృష్టిస్తే కఠిన చర్యలు**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**

నాగర్ కర్నూల్ / బిజినపల్లి, ఆగస్టు 06 (మనం న్యూస్) : నాగర్ కర్నూల్ జిల్లాలో ఖరీఫ్ పంటకు అవసరమైన ఎరువు నిల్వలు ఉన్నాయనీ ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా కృత్రిమ కొరతలు సృష్టిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరించారు. బిజినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎరువుల గోడౌన్ ను బుధవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, ఎరువుల నిల్వలను పరిశీలించారు. రాసి పెట్టిన ఎరువు నిలువలను, గోదాములో ఉన్న యూరియా నిలువలను పరిశీలించారు. యూరియా నిలువలు, డిఎపి నిలువలు ఆన్లైన్లో నిక్షిప్తం ఉన్న నిల్వలతో సరిపోల్చి చూసారు. ప్రతి ఎరువుల దుకాణం ముందు ఎరువుల నిల్వ, ధరల సూచిక బోర్డు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేయాలని, ధరలను పర్యవేక్షించాలని ఆదేశించారు. డిఎపి, యూరియా, జిప్సం, ఫాస్ఫరస్ వంటి ఎరువుల వివరాలు సూచిక బోర్డుపై ఉండాలన్నారు. అక్కడికి వచ్చిన రైతులను పలుకరించిన జిల్లా కలెక్టర్ ఎరువులు సరిపడా అందుతున్నాయా అని ఆరా తీశారు. ఎరువుల పంపిణీ సంతృప్తికరంగా ఉందని, తమ అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్నాయని, ఎరువుల సరఫరాపై రైతులు సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ, జిల్లాలో రైతుల అవసరానికి అనుగుణంగా ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎరువుల నిల్వలు మిగిలి ఉండగానే, కొత్తగా ఎరువుల స్టాక్ తెప్పించుకుంటున్నట్లు తెలిపారు. అన్ని ప్రాంతాల్లో ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్న ఫలితంగా ఎక్కడ కూడా కొరత ఏర్పడలేదని, రైతులు కూడా ఒకేసారి కాకుండా తమ అవసరాలకు అనుగుణంగా ఎరువులను తీసుకువెళ్లాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, మండల వ్యవసాయ అధికారులు ఉన్నారు.

# తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించిన కలెక్టర్



**గురుకులంలో కలెక్టర్ రాత్రి బస**

**గురుకుల బాలికలకు పోక్సో చట్టం,జీవన నైపుణ్యాలు పెంపు పై అవగాహన కలిగించిన కలెక్టర్, అధికారులు**

మహబూబ్ నగర్, 06ఆగస్టు (మనం బ్యూరో): మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో భగీరథ కాలనీ లో ఉన్న తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల 1,2,3 ను కలెక్టర్ విజయేందిర బోయి,మహిళా అధికారులు,భరోసా కేంద్రం సిబ్బంది,తదితరులు బుధవారం రాత్రి సందర్శించారు. పిల్లలకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ,మహిళా అధికారులు,భరోసా సెంటర్ టీమ్,అర్. బి.ఎస్.కె.టీమ్, పోక్సో చట్టం పై అవగాహన కలిగించారు.గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగించారు.ముఖ్యంగా పిల్లలు దగ్గరి,తెలిసిన వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి.దృఢంగా ఉండాలి.లైగింక వేధింపులకు పాల్పడిన,శరీర భాగాలు టచ్ చేసిన వెంటనే తల్లిదండ్రులకు,టీచర్లకు తెలుపాలని అన్నారు.అదే విధంగా జీవన నైపుణ్యాలు గురించి వ్యక్తిత్వ వికాసం గురించి వివరించారు. కోమల్ అనే బాలిక వీడియో ప్రదర్శించారు, భగవంత్ కేసరి సినిమాలో హీరో బాలకృష్ణ చెప్పే కూతురుకు ధైర్యం నూరిపోసి తన పై విశ్వాసం కలిగేలాచెప్పే డైలాగులు వినిపించారు.పిల్లల తో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.గురుకుల పాఠశాలలో విద్యార్థినులతో కలిసి రాత్రి భోజనం చేశారు..గురుకులం లో రాత్రి బస చేశారు.కలెక్టర్ వెంట మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శంకరాచారి,మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం,ఎస్.సి.అభివృద్ధి అధికారిణి సునీత,బి. సి.అభివృద్ధి అధికారిణి ఇందిరా,డి.అర్.డి. ఏఅదనపు పి.డి.లు శారద, ముషాయుధా బేగం,జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి పద్మజ, అర్.బి.ఎస్. కె టీమ్,భరోసా టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా యుద్ధనౌక గద్దరన్న వర్ధంతి

హన్వాడ మండలం ఆగస్టు 06,(మనం న్యూస్): హన్వాడ మండలం లోని ప్రజాయుద్ధనక గద్దర్ అన్న వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన టి.ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగు వాసు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో గద్దరన్న మాటలు పాటలు కీలక పాత్ర పోషించాయనీ ఆయన తెలంగాణ ఉద్యమంలో గద్దరన్న పాత్ర చాలా తోడ్పందని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో టి.ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగు వాసు మరియు ప్రధాన కార్యదర్శి గడ్డం కురుమయ్య మునుమోక్షం కుర్మయ్య మండల నాయకులు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.

# వాగులో జారిపడి మహిళా గల్లంతు

జడ్చర్ల ఆగస్టు 8 (మనం న్యూస్) జడ్చర్ల మండలం లోని నెక్కొండ గ్రామంలో బుధవారం ప్రమాదవశాత్తు కాలుజారి దుందుభి వాగులో చెక్ డ్యామ్ లో పడి మహిళ గల్లంతు స్థానికుల వివరాల ప్రకారం నెక్కొండ గ్రామానికి చెందిన బెల్లం జ్యోతి వయసు అందాజ 35 సంవత్సరాలు ఆమెకు నలుగురు కొడుకులు భర్త వ్యవసాయ కూలీతోపాటు ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు జ్యోతి రోజు కూలి పని చేస్తూ జీవనం సాగించేది రోజులాగే వ్యవసాయ పనులకు వెళుతుండగా కాలు జారి దుందుభి వాగు చెక్ డ్యామ్ లో గల్లంతయ్యింది ఘటన స్థలానికి పోలీస్, ఫైర్ సిబ్బంది చేరుకొని వాగులో గాలింపు చర్యలు చేపట్టడంతో మహిళ జ్యోతి మృతదేహాన్ని బయటకు వెలికి తీశారు మహిళా రుతదేహానికి గల కారణాలు తెలియాల్సి ఉంది



# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులు...

**జైలు శిక్షతో పాటు జరిమానా విధించిన న్యాయమూర్తి...**

కల్వకుర్తి రూరల్ ఆగస్టు 06(మనం న్యూస్): మద్యం సేవించి వాహనాలు నడపరాదని కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి ఓ ప్రకటనలో హెచ్చరించారు.ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులను బుధవారం కల్వకుర్తి పట్టణంలోని కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి విచారణ జరిపి ఒక వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు 600/-రూపాయల జరిమానా,మరో వ్యక్తికి ఒక రోజు జైలు శిక్షతో పాటు 600/- రూపాయల జరిమానాలు విధించినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు.

# అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**– గుమ్మడి నర్సయ్య, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపాధ్యక్షులు**




మహబూబ్ నగర్, టౌన్,06ఆగస్టు( మనం న్యూస్): అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర మహాసభలను విజవంతం చేయాలనీ ఇలెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య కోరారు.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని టి ఎన్ జి వో భవనంలో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పునాసు విత్తనాలు వేశారని,అదేవిధంగా వరి నారుమల్లు వేసుకున్నారు. చాలావరకు నాట్లు కూడా వేసుకునుటకు రైతులు భూములను సన్నద్ధం చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎరువులు డీఏపీ, యూరియా రైతులకు అవసరమవుతున్నా యి. యూరియా కొరత అనేది మార్కెట్లో విరివిగా ఉందని ప్రచారంలో ఉంది. దాన్ని సాకుగా చూపించి రైతుకు రెండు బస్తాలు మాత్రమే యూరియా సరఫరా చేస్తున్నారు. ఇది ఎందుకూ సరిపోదు. కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా భావించి ఆయా రాష్ట్రాలకు అవసరాలరీత్యా అవసరమైనంత యూరియాను సరఫరా చేయాలి. ఎలాంటి ప్లాను లేకపోవడం వలన బయటినుండి దిగుమతి కావాల్సినటువంటి యూరియా అందకపోవటం వలన యూరియా కొరత ఏర్పడింది.

మార్కెట్లో విత్తనాల కొరత , కల్తీ విత్తనాల సమస్య నెలకొని ఉన్నదన్నారు. ప్రభుత్వ అధికారులు వాటిని అరికట్టడంలో పూర్తిగా విఫలం చెందారు. అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన విస్మరించి ఆఫీసులకే పరిమితమైపోయారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా కనబడుతున్న నిర్లక్ష్యము. ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ కూడా సరిగ్గా లేకపోవడం వలన ఈ పరిస్థితి దాపురించింది. దీనిని అరి కట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

రాష్ట్రంలో ప్రారంభించిన ప్రాజెక్టులు పడకేసి కూర్చున్నాయి. మహబూబ్ నగర్ జిల్లాలో చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఇప్పటికీ భూములు కోల్పోయిన రైతులకు ఇవ్వాల్సిన పరిహారాన్ని చెల్లింపులో జరుగుతున్న జాప్యం అంతా ఇంత కాదు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం వర్షాకాలం నాటికి నీటిని అందిస్తామని చేస్తున్న వాగ్దానాన్ని నెరవేర్చుకోవటం లేదు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి వ్యవసాయానికి నీటిని ఇవ్వాలి. జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టులు ఏవి కూడా పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాలేదు. వాటన్నిటిని పూర్తి చేసి రైతుల పొలాలకు నీటిని పారించాలి.

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ ప్రతి రైతుకు రెండు లక్షల వరకు చేస్తానని వాగ్దానం చేసి ఉంది. 42 వేల కోట్ల రుణమాఫీ చేయవలసి ఉండగా కేవలం 21 వేల కోట్ల వరకు మాత్రమే రుణమాఫీ చేశారు. అంటే సగం మాత్రమే అమలు చేశారు. అదేవిధంగా వరుసగా ఇవ్వాల్సిన రైతు భరోసాను ఇవ్వటం లేదు. గత రెండు దఫాలుగా రైతు భరోసాను ఇవ్వలేదు. రైతు భరోసాను 15 వేలు వాగ్దానం చేసి 12 వేలకు కుదించారు. రైతులకు ఇచ్చిన హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైన పరిస్థితిని చూడవచ్చును.

కేంద్ర ప్రభుత్వం రైతాంగం యొక్క వత్తిడి ఫలితంగా రద్దు చేసిన మూడు నల్ల చట్టాల స్థానంలో ' జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం 'పేరిట కొత్త చట్టాన్ని అమలు చేయుటకు పూనుకుంటున్నారు. ఇది దొడ్డిదారిన రద్దుచేసిన చట్టాలను పునరుద్ధరించడమే అవుతుంది. అదేవిధంగా వ్యవసాయ మోటార్లకు మీటర్లను బిగించి బిల్లులు వసూలు చేసే పద్ధతికి శ్రీకారం చుట్టింది. రైతులకు పంటల బీమా ను, ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడిన పరిహారాన్ని చెల్లించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయి. వీటికి వ్యతిరేకంగా రైతాంగం ఉద్యమించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ప్రభాకర్ మాట్లాడుతూ అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జాతీయ స్థాయిలో 16 రాష్ట్రాల్లో శాఖలను కలిగి ఉన్నది. తెలంగాణ రాష్ట్రంలో రైతాంగ సమస్యలపై సుదీర్ఘంగా పోరాడుతున్నది. దేశవ్యాప్తంగా 500 కు పైగా రైతు సంఘాలతో కూడిన సంయుక్త కిసాన్ మోర్చలో భాగస్వామిగా ఉన్నది. అలాంటి సంఘం రాష్ట్ర మహాసభలను ఆగస్టు 25,26 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించుకుంటున్నది. రాష్ట్ర మహాసభల్లో భాగంగా 25 వ తేదీనాడు మెట్టుగడ్డ నుండి బాయ్స్ జూనియర్ కళాశాల వరకు ర్యాలీ అనంతరం అక్కడే బహిరంగ సభ ఉంటుంది. మరుసటి రోజు 26 ఆగస్టున జిల్లా కేంద్రంలోని సుదర్శన్ ఫంక్షన్ హాల్ లో ప్రతినిధుల సభ ఉంటుంది. ఈ సభలో సంఘం యొక్క కార్యక్రమం నిబంధనావళి తదితర రాజకీయ అంశాలపై కూడా చర్చలు ఉంటాయి. సభలను విజయవంతం చేయవలసినదిగా రైతాంగాన్ని కోరుతున్నాము. సభలు విజయవంతం అయ్యేందుకు ప్రజాస్వామిక వాదులు, ప్రజలు సహాయ సహకారాలు అందించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.



# తెలంగాణకు దిక్సూచి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్

**కల్వకుర్తి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శర్వాణి..**

**ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి ఘన నివాళి**

కల్వకుర్తి ఆగస్టు06(మనం న్యూస్): ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ రాష్ట్రానికి దిక్సూచి అని కల్వకుర్తి మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శర్వాణి అన్నారు.బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ శర్వాణి సిబ్బందితో కలిసి ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కృషి ఎనలేనిదని ఆయన ఆశయాలను ప్రతిఒక్కరు కొనసాగించాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నష్ట పరిహారం సమస్య పరిష్కరిస్తాం

కొల్లాపూర్, ఆగస్టు 06 (మనం న్యూస్) : పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భూములు, ఆస్తులు నష్ట పోయిన కుటుంబాల నష్ట పరిహారం సమస్య పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన నార్లాపూర్ రిజర్వాయరులో భూములు, ఇండ్లు ఇండ్ల స్థలాలు కోల్పోయిన కొల్లాపూర్ మండలములోని బోడబండ తండా గ్రామ పరిధిలోని అంజనగిరి సున్నపు తండా వడ్డే గుడిసెలలోని రైతులకు పరిహారం ఇవ్వాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ తో బుధవారం సమావేశం నిర్వహించారు. సర్వం కోల్పోయిన వారి కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇచ్చిన ఆదేశాలతో కొల్లాపూర్ మాజీ జడ్పీటీసీ మూడావత్ హన్మంతు నాయక్ నాయకత్వంలో నాగర్కర్నూల్ జిల్లా కలేక్టరేటులో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాగర్



కర్నూల్ జిల్లా అదనపు కలెక్టరు అమరేందర్, మహబూబ్నగర్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, కొల్లాపూర్ ఆర్డీవో భన్సిలాల్ నాయక్, కొల్లాపూర్ ఎమ్మార్వో విష్ణువర్ధన్ రావు హాజరయ్యారు. నష్ట పోయిన రైతులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద 199, 118 ఇండ్లకు తక్షణమే నష్ట పరిహారం సమస్యలను పూర్తి చేస్తామని అధికారులు హామి ఇచ్చారు. తక్షణమే సంబంధించిన వివరాలను సమకూర్చి త్వరలోనే మంత్రి జూపల్లి కృష్ణారావుతో సమావేశం నిర్వహించి ఈ సమస్యలను త్వరగా పూర్తిగా చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బాలయ్య, సీతారాం నాయక్, నాయకుడు కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.

# జీవనం ప్రతిబింబించాలి

**-సంప్రదాయబద్ధంగా ఆదీవాసీ వేడుకలు**

**-అత్యంత ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి భారీ ఏర్పాట్లు**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**




నాగర్ కర్నూల్, ఆగస్టు 06 (మనం ప్రతినిధి) : గిరిజనుల ఆచారాలు, సంప్రదాయాలు, జీవన విధానం ప్రతిబింబించేలా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులును ఆదేశించారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఐటీడీఏ ఇంచార్జ్ పిఒ రోహిత్ గోపిడి, డిఆర్డిఓ చిన్న ఓబులేసు సంబంధిత అధికారులు, చెంచు నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉత్సవాన్ని నిర్వహించాలన్నారు. అచ్చంపేట పట్టణ కేంద్రంలో సుమారు వెయ్యి మంది చెంచు ప్రజలు, ఉద్యోగులతో నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సభకు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివాసీ ప్రజల భాగస్వామ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆయా సంఘాలకు సూచించారు. ఇందులో ఆదివాసి ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులను సన్మానించనున్నారు. ఆదివాసీ సంఘాల సమన్వయంతో ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గిరిజన ఆదివాసి చెంచుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదన్నారు. జిల్లా యంత్రాంగం తరపున చెంచుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. చెంచు పెంటల వారీగా సమస్యలను చెంచు నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ చెంచుగూడేల్లోని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ఆదివాసి గిరిజన, చెంచు సంఘాల నాయకులు గురువయ్య, శ్రీనివాసులు, పెద్దిరాజు, నాగరాజు, పద్మ, రాములు, వెంకటస్వామి, లింగస్వామి, హనుమయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

# గుర్తింపు ప్రక్రియ వేగవంతం

## -క్షయ వ్యాధిగ్రస్థుల గుర్తింపుతోనే వ్యాధి నిర్మూలన సాధ్యం..

నాగర్ కర్నూల్ రురల్, ఆగస్టు 06 (మనం న్యూస్) : క్షయ వ్యాధిగ్రస్థుల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయడం వల్లనే వ్యాధిని నిర్మూలించడం సాధ్యమవుతుందని డాక్టర్ వాణి అన్నారు. పెద్దముద్దునూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో బుధవారం ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భమగా క్షయ వ్యాధి, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులను గుర్తించేందుకు మొబైల్ ఎక్సరే ద్వారా వ్యాధి అనుమానితులకు పరీక్షలు చేశారు. తూడుకుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో వృద్ధులు, చక్కర వ్యాధి గ్రస్థులు, హైపర్ టెన్షన్, మధ్యపానం, దూమపానం అలవాటున్న100 మందికి అన్ని పరీక్షలతో పాటు ఎక్సరే పరీక్షలు చేశారు. సంభంధిత వ్యాధులు గుర్తించిన వారికి అవసరమైన మందులు అందజేశారు. ఈ సందర్భమగా డాక్టర్ వాణి ప్రజలకు పలు రకాల వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి, ఎంపీహెచ్ఈఓ ఎం.డీ.ఫసి, సూపెర్ వైజర్లు జ్యోతి, శ్రీనివాస్, రాజకుమార్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ రమేష్, భవిష్య భారత్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సజ్జాద్ అలీ, ఏఎన్ఎంలు లక్ష్మి, నరసమ్మ, పద్మ, అమన్, చందు పాల్గొన్నారు.






## తెలంగాణ జాతి పితకు.. విశ్రాంత ఉద్యోగుల నివాళి

నాగర్ కర్నూల్ టౌన్, ఆగస్టు 06 (మనం న్యూస్) : నాగర్ కర్నూల్ జిల్లా విశ్రాంత ఉద్యోగస్తుల కార్యాలయం రాధా క్రిష్ణ భవన్లో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మా తెలంగాణ మాకు కావాలని నినదించిన ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. జయశంకర్ సార్ తెలంగాణ సిద్ధాంతకర్తగా ముందుండి తెలంగాణ ఉద్యమాన్నినడిపించినారని, వారి సేవలను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరబోరన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు జే.రామచంద్రారెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు వార్డెన్ చెన్నయ్య, మండల కార్యదర్శి యుగంధర్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాసులు, పాపిరెడ్డి, విష్ణుమూర్తి, పాండు, రాములు, బాలకృష్ణ, కిషన్ రావు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన ధ్యాన్ చంద్ అకాడమీ విద్యార్థులు

నాగర్ కర్నూల్ రురల్, ఆగస్టు 06 (మనం న్యూస్) : నేషనల్ జావెలిన్ డేను పురస్కరించుకుని జనగాం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి 4వ నేషనల్ జావెలిన్ డే సెలబ్రేషన్స్, కిడ్స్ అథ్లెటిక్స్ మీట్ కు నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ధ్యాన్ చంద్ లక్ష్యం ఫిజికల్ ఫిట్నెస్ అకాడమీ క్రీడాకారులు ఎంపికైనట్లు కోచ్ రాణా మల్లేష్ తెలిపారు. విద్యార్థులకు ప్రతి రోజూ ఉదయం, సాయంకాలం అథ్లెటిక్స్ లో ప్రత్యేకమైన శిక్షణ అందించినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పలువురు అభినందించారు.

### రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు

అండర్ 8 విభాగంలో 60 మీటర్ల పరుగు పందెంలో మేధాన్ష్, స్టాండింగ్ బ్రాడ్లో దీపక్ రాయ్, అండర్-10 విభాగంలో 60 మీటర్ల పరుగు పందెంలో శ్రీనాథ్, 60 మీటర్ల పరుగు పందెంలో నేహా, 60 మీటర్ల పరుగు పందెంలో యక్ష, స్టాండింగ్ బ్రాడ్ జంప్ లో కనిష్క, అండర్-12 విభాగంలో 60 మీటర్ల పరుగు పందెంలో అభినవ్ రెడ్డి ఏమికయ్యారు.



## మక్కా యాత్రికులకు సన్మానించిన మాజీ కౌన్సిలర్




కల్వకుర్తి ఆగస్టు06(మనం న్యూస్): కల్వకుర్తి పట్టణం నుంచి పవిత్ర మక్కా యాత్రకు వెళ్తున్న వారిని బుధవారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ నాజీయా మక్బూల్ తన నివాసంలో భోజన ఆతిథ్యం ఇచ్చి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మక్కాలో కల్వకుర్తి మున్సిపాలిటీ ప్రజలు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేయాలని మక్కా యాత్రికులను కోరినట్లు మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ నాజియా మక్బూల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షానవాజ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చంద్రకాంత్ రెడ్డి, ముస్లీం మైనారిటీ నాయకులు పప్పు,ఇంతియాజ్ ఖాన్, సలీం,నిరంజన్ పాషా, మహమూద్,ఖాజ,జమీర్, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో మహిళా కాపలాదారు దరఖాస్తులు



చారకొండ ఆగస్టు 06(మనం న్యూస్): చారకొండ మండలం కస్తూరబా గాంధీ బాలికల విద్యాలయంలో రాత్రి కాపుల దారుగా మహిళా అభ్యర్థి నుండి దరఖాస్తుల స్వీకరించబడునని బుధవారం ఎంఈఓ ఝాన్సీరాణి ప్రకటనలో తెలిపారు.మహిళా అభ్యర్థులు విద్యా అర్హత 10వ తరగతి ఉత్తీర్ణురాలై,తగిన ధృవపత్రాలను తేదీ 11 ఆగస్టు 2025 రోజున సాయంత్రం5 గంటలలోపు ఎం ఆర్ సి నందు సమర్పించాలని ఎంఈఓ తెలిపారు.ఇట్టి దరఖాస్తులను త్రీసభ్య కమిటీ(ముగ్గురు) ఎంపీడీవో తాసిల్దార్ ఎంఈఓ పరిశీలించడం జరుగుతుంది.కావున మండల మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పట్టిక ప్రకటనలు ఎంఈఓ కోరడమైనది.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి



నాగర్ కర్నూల్ టౌన్, ఆగస్టు 06 (మనం న్యూస్) : ఆగస్టు 10న రాష్ట్ర రాజధానిలోని రవీంద్రభారతిలో నిర్వహించనున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని జై గౌడ్ ఉద్యమం జిల్లా అధ్యక్షుడు తమటం వెంకటస్వామి గౌడ్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సోమ ప్రగతి గౌడ్ కోరారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం ఉత్సవాల పోస్టర్ విడుదల చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన వ్యక్తి జయంతి ఉత్సవాలలో జిల్లాలోని గౌడ కులస్తులందరూ పాల్గొని వేడుకను ఘనంగా నిర్వహించలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జై గౌడ ఉద్యమం రాష్ట్ర అధ్యక్షుడు గుండ్రాతి నారాయణ గౌడ్ హారవనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణ గౌడ్, రమేష్ గౌడ్, నోముల సురేష్ గౌడ్, కాట గొని హరీష్ గౌడ్, కొల్లాపూర్ తాలూకా అధ్యక్షుడు సుర గొని వెంకటస్వామి గౌడ్, నిర్మల గౌడ్, తమటం రామన్ గౌడ్, రంజిత్ గౌడ్, తమటం యుగందర్ గౌడ్, కాటమొని శ్రీధర్ గౌడ్, లింగాల చక్రధర్ గౌడ్, గుండ్రాతి సత్యం గౌడ్, కట్ట రమేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, యూత్ ఉపాధ్యక్షులు హరీష్ గౌడ్, బాలింగం గౌడ్, పరమేశ్వర్ గౌడ్, యుగేందర్ గౌడ్, జై గౌడ్ ఉద్యమం నాయకులు పాల్గొన్నారు.



## కల్వకుర్తి నూతన ఆర్డీఓగా ఎంపీ జనార్ధన్ రెడ్డి

కల్వకుర్తి ఆగస్టు 06(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజర్ గా పని చేస్తూ బుధవారం కల్వకుర్తి నూతన ఆర్డీఓగా ఎంపీ జనార్దన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కల్వకుర్తి నూతన ఆర్డీఓ పదవి బాధ్యతలు స్వీకరించిన ఎంపీ జనార్దన్ రెడ్డి కు కల్వకుర్తి రెవిన్యూ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల తహసిల్దార్లు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.గతంలో కల్వకుర్తి ఆర్డీఓగా పనిచేసిన శ్రీనునాయక్ పదోన్నతిపై నారాయణపేట జిల్లాకు అదనపు కలెక్టర్ గా వెళ్లారు.ఈ సందర్భంగా కల్వకుర్తి నూతన ఆర్డీఓ ఎంపీ జనార్దన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రజలకు రెవెన్యూ పరమైన సమస్యలను సిబ్బంది సహకారంతో సత్వరం పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.అనంతరం ఆయన కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహసిల్దార్లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల తహశీల్దార్లు సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలి

ఎస్సై శంషుద్దీన్

చారకొండ ఆగస్టు(మనం న్యూస్): వాహనదారులు రోడ్డుపై వెళ్లేటప్పుడు రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్త్రు శంషుద్దీన్ అన్నారు.బుధవారం చారకొండ మండల కేంద్రంలోని టోల్ ప్లాజా వద్ద ఎస్త్రు వారి బృందంతో వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులకు ఎస్త్రు సూచనలు సలహాలు సూచించారు.రోడ్డు నిబంధనలు పాటించాలని రోడ్డు నిబంధనలు పాటించకపోతే చట్టరీత్య చర్య తీసుకోబడునని వానదారులకు హెచ్చరించారు. వాహనం నడిపేటప్పుడు సీట్ బెల్ట్, హెల్మెట్,పొల్యూషన్,వాహన పత్రాలు ఉంచుకొని వాహనం ఓవర్టేక్ చేయకుండా ఇతరులకు హాని కలిగించకుండా నెమ్మదిగా వెళ్లాలని,వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపరాదని వాహనదారులకు హెచ్చరించారు.వాహన తనిఖీలో హెడ్ కానిస్టేబుల్ తిరుమల రావు,కానిస్టేబుళ్లు ప్రశాంత్,శేఖర్ ఉన్నారు.





## రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన మాజీ మంత్రి..

జడ్చర్ల, ఆగస్టు 6 (మనం న్యూస్): జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలం చెన్నవెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గువ్వల నర్సింహులు రోడ్డు ప్రమాదం లో గాయపడి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి బుధవారం హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ లకు సూచించారు

## గుర్తు తెలియని శవం లభ్యం

కొల్లాపూర్ / పెద్దకొత్తపల్లి, ఆగస్టు 06 (మనం న్యూస్) : పెద్దకొత్తపల్లి మండలంలోని కల్వకోల్ గ్రామ సింగోటం చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభించింది. పూర్తిగా గుర్తుపట్టలేనంతగా కుళ్ళిపోయి స్థితిలో ఉన్న మృతుడి వయస్సు 40 సంవత్సరాలు ఉండవచ్చని భావిస్తున్నారు. మృత దేహంపైన గోధుమ రంగు ఫుల్ చొక్కా, బూడిద రంగు నైట్ పాయింట్, కుడి చేతికి రాగి కడియం, ఎడమ కాలుకు నల్లని దారం ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఎత్తు సుమారుగ 5 పీట్ల 6 ఇంచుల పొడవు ఉంటుందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దకోటపల్లి ఎస్ఐ వీ.సతీష్ తెలిపారు. ఎవరైనా మృతదేహాన్ని గుర్తిస్తే పెద్దకొత్తపల్లి ఎస్ఐ నంబరు 8712657721, కొల్లాపూర్ సీఐ నంబరు 8712657718కు సమాచారం అందించాలన్నారు.

## రోడ్డు వేశారు క్యూరింగ్ మరిచారు

నాగర్ కర్నూల్ టౌన్, ఆగస్టు 06 (మనం న్యూస్) : జిల్లా కేంద్రంలోని రామకృష్ణ థియేటర్ ప్రాంతంలో గత నాలుగు రోజుల కిందట సిసి రోడ్డు వేశారు. అయితే నీళ్లు పట్టడం మాత్రం విస్మరిస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కోట్లాది రూపాయల నిధులు సిసి రోడ్ల కోసం మంజూరు చేయించారు. కానీ మున్సిపాలిటీ అధికారుల పర్యవేక్షణ లోపంతో కొన్నిచోట్ల వేసిన సీసీ రోడ్లలో నీటి క్యూరింగ్ ను చేపట్టడం లేదు. దీనివల్ల లక్షల రూపాయలతో వేసిన సీసీ రోడ్లు దెబ్బతింటాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి సిసి రోడ్ల పనులను పర్యవేక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

